# హెల్తీ సొసైటీ నిర్మాణమే లక్ష్యం

- స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా మేనేజర్ టీ.క్రిష్ణవేణి
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా '' పోషన్ పక్వాడా'' కార్యక్రమం

హెల్తీ సొసైటీ నిర్మాణమే లక్ష్యమని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా మేనేజర్ టీ.క్రిష్ణవేణి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం మరియు యువజన సర్వీసుల శాఖల( స్టెప్ – స్వశక్తి) సంయుక్త ఆధ్వర్యంలో '' పోషన్ పక్వాడా '' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మినిస్ట్రీ ఉమెన్ అండ్ చైల్డ్ డెవలప్‌మెంట్ వారు ఈ కార్యక్రమాన్ని '' న్యూట్రిషన్ ఫర్ ఆల్ : టుగెదర్ టువర్డ్స్ ఏ హెల్తీ ఇండియా '' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా మేనేజర్ టీ.క్రిష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులందరూ సమతుల్యమైన ఆహారాన్నే తీసుకోవాలన్నారు. అప్పుడే మన మెదడు సక్రమంగా పనిచేయడంతో పాటు మంచి ఆలోచనలతో చురుకుగా ఉంటారన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, ప్రోటీన్లు,కాల్షియం ఎక్కువగా ఉన్న పదార్థాలనే వినియోగించాలన్నారు. రాగులు, జొన్నలు, సజ్జలు, అరికెలు వంటి చిరుధాన్యాలను ప్రతి రోజు ఆహారంలో ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్‌వైజర్ సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ పోషణ విలువలు లేని ఆహారం తీసుకున్నట్లైతూ డయాబెటిస్ వంటి రోగాలు వస్తాయని హెచ్చరించారు. తిరిగి పాత సాంప్రదాయ పద్ధతులలోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. రాగి పాత్రలు, మట్టి పాత్రలు తిరిగి వినియోగించాలన్నారు. ప్రతి రోజు రాగి జావ తాగితే అందరూ బలంగా ఉంటారని తెలిపారు. ప్రతిరోజు ఆహారంలో రైస్‌కు బదులు మిల్లెట్స్‌ను తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన స్త్రీ శిశు సంక్షేమ శాఖ దిశా లాయర్ ఏ.విజయలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తులో తృణధ్యాన్యాలే మానవులకు ఆహారంగా ఉండబోతాయని అన్నారు. ఆధునిక యుగంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫుడ్ టెక్నాలజీ డిపార్ట్‌మెంట్

అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.